మద్యం పాలసీలో ఎన్టీఆర్ విధానానికి కట్టుబడాలి

ఏపీ మహిళా సమాఖ్య డిమాండ్

విశాలాంధ్ర - గాజువాక: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త మద్యం పాలసీ మహిళల పాలిట శాపంగా ఉందని టీడీపీ వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావు ఆశయాలకు కట్టుబడి సంపూర్ణ మద్య నిషేధం అమలు జరపాలని ఏపీ మహిళా సమాఖ్య అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బూసి పరమేశ్వరి డిమాండ్ చేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఉక్కు నగరం గాంధీ పార్కులో విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పరమేశ్వరి మాట్లాడుతూ 1994లో ఎన్టీ రామారావు సంపూర్ణ మద్య నిషేధంపై తొలి సంతకం చేసిన విషయం చంద్రబాబు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. గత ప్రభుత్వం రేట్లు పెంచి మందు షాపుల ద్వారా పేదవాడి ఆదాయం కొల్లగొట్టిందని, నేటి కూటమి ప్రభుత్వం రేట్లు తగ్గించామని మందు బాబులు మరింత ఎక్కువ తాగే విధంగా ప్రోత్సహిస్తున్నారని, దీంతో పేదల సంసారాలు గుల్ల అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎం.తులసి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొలివలస లక్ష్మి, కే.రమణమ్మ, సరస్వతి, మున్ని తదితరులు పాల్గొన్నారు.

5న పడమటీది నాటకం పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ: ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ద్వారకానగర్‌లోని పౌర గ్రంథాలయంలో ఈనెల 5వ తేదీన సాయంత్రం 6 గంటలకు మిరప మహేష్ కవిత్వం "పడమటీది నాటకం" పుస్తకావిష్కరణ సభ ఏర్పాటు చేసామని అరసం విశాఖ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు తెలిపారు. ఈ సభకు మాజీ యు.పి.ఎస్.సి. సభ్యులు, ద్రవిడ విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ఎస్.చలం ముఖ్య అతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. అరసం విశాఖ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు అధ్యక్షతన జరిగే ఈ సభలో డాక్టర్ డి.వి.సూర్యారావు, డాక్టర్ బండి సత్యనారాయణ, ఎస్.హనుమంతరావు, డాక్టర్ సి.ఎన్.క్షేత్రపాల్ రెడ్డి ఆత్మీయ అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. మరో ప్రముఖ కవి మోకా రత్నరాజు ప్రియాతిథిగా, ప్రముఖకవి-విమర్శకుడు డాక్టర్ మాటూరి శ్రీనివాస్ కావ్య సమీక్ష చేస్తారన్నారు. మేడా మస్తాన్ రెడ్డి సభా నిర్వహణగావిస్తారని, ఈ సాహిత్య సభకు నగరంలోని కవులు, కళాకారులు, సాహిత్యాభిలాషులు వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.

75 దుకాణాలు సీజ్ చేసిన వీఎంఆర్డీఏ అధికారులు

విశాలాంధ్ర - విశాఖ: విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్డీఏ)కు చెందిన వాణిజ్య సముదాయాల్లో అద్దెకు ఉన్న దుకాణదారులు, లీజుదారులు బకాయి ఉన్న నెలసరి అద్దెలను చెల్లించి సంస్థ చేపడుతున్న అభివృద్ధి పనులకు తోడ్పడవలసిందిగా మెట్రోపాలిటన్ కమిషనర్ కెఎస్ విశ్వనాథన్ కోరారు. ప్రత్యేక డ్రైవ్‌లో బకాయి ఉన్న 75 దుకాణాలకు తాళాలు వేశారు. సుమారు రూ.73 లక్షలు బకాయిలు వసూలు చేసినట్టు ఎంసీ తెలిపారు.

బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ఉక్కు నగరంలోని సీ భవన్‌లో అక్టోబర్ 10న సాయంత్రం 6 గంటలకు జరిగే బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం ఉక్కు నగరంలో స్టీల్ ప్లాంట్ తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశం ఎన్.కుమార స్వామి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి సంఘం ముఖ్య సలహాదారు, జనరల్ మేనేజర్ ఎన్.వీరేశం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఏటా ఉక్కు నగరంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్ మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలలో తెలంగాణ ఉక్కు కుటుంబాలు పాల్గొనాలని సూచించారు. ఇంకా ఈ సమావేశంలో ప్రతినిధులు బి.వెంకటేశ్వర్లు, ఎంకెవిఆర్ మోహన్ రావు, ఎన్.నర్సింగరావు, సి.హెచ్ రవి కుమార్, బానోత్ గణేష్, బి.బాలాజీ, భిక్షం, పరమేశ్ పాల్గొన్నారు.

సత్యం, అహింస సూత్రాలను దృఢంగా అనుసరించాలి

ఎంపీ సీఎం రమేష్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సత్యం అహింస సూత్రాలను దృఢంగా అనుసరించాలని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఖాదీ సంతలో పాల్గొని మహాత్ముల విగ్రహాలకు నివాళులర్పించారు. అనకాపల్లి ఎంపీ రమేష్ మాట్లాడుతూ బాపు జీవితం, సత్యం, సామరస్యం, సమానత్వంపై ఆధారపడిన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఖాదీ సంతకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో చోడవరం శాసనసభ్యులు కేఎస్ఎన్ రాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్, బీజేపీ రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర, బీజేపీ పార్వతీపురం జిల్లా ఇన్‌చార్జి ప్రకాష్ రెడ్డి, బీజేపీ శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జి ఎన్.విజయానంద రెడ్డి, బీజేపీ ఏలూరు జిల్లా ఇన్‌చార్జి బి.నరేంద్ర ప్రకాష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్ యాదవ్, పాలిమేర శ్రీనివాసరావు, శ్రీరంగం ధనేశ్వరరావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పల రామ్ కుమార్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డా॥ఎం.వి.వి.ఎస్.మూర్తికి గీతం నివాళి

విశాలాంధ్ర - మధురవాడ: గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (గీతం) విద్యాలయాన్ని స్థాపించడానికి స్వర్గీయ ఎమ్.వి.వి.ఎస్.మూర్తికి మహాత్మా గాంధీ స్ఫూర్తి అని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి వర్ధంతి కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు పేర్కొన్నారు. గీతం సమీపంలోని డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి స్మృతివనం వద్ద నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి పారిశ్రామిక, రాజకీయ, విద్యారంగాలలో డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. జీవితంలో విజయాలను, అపజయాలను సమంగా స్వీకరించడం, అంకిత భావం, కష్టపడే తత్వం డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి నుంచి నేర్చుకోవలసిన విషయాలన్నారు. ఎంత కష్టం అయినా గాంధీ మార్గంలో డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి సాగించిన ప్రయాణాన్ని గీతం కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ్, గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్సర్ ప్రో-వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.గీతాంజలి, గీతం సలహాదారు ప్రొఫెసర్ గొల్లు సూర్యనారాయణ, వివిధ కళాశాలల డీన్‌లు, ప్రిన్సిపాల్స్, బోధన, బోధనేతర సిబ్బంది, ఎమ్.వి.వి.ఎస్.మూర్తికి నివాళులర్పించారు.

ప్రతిభకు పురస్కారం

విశాలాంధ్ర - ఆనందపురం: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలంలో పారిశుధ్య కార్యక్రమాలు అమలులో విశిష్ట సేవలు అందించినందుకు మండల ఈఓఆర్డీ కె.రామారావు, విస్తరణాధికారి పంచాయతీరాజ్ ప్రశంసా పత్రంను విశాఖ జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తోటి అధికారుల సహకారంతో సాధ్యమైందని, అదేవిధంగా గుర్తించిన జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల సిబ్బంది పలువురు అభినందనలు తెలిపారు. అలాగే గొట్టువల్లి కార్యదర్శి సురేష్, గండిగుండం కార్యదర్శి మౌలాలి వీళ్ళ ఇరువురికి అవార్డులు లభించాయి.

పోరాటం ద్వారానే విశాఖ ఉక్కు పరిరక్షణ

ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ పాదయాత్ర, సభలో పలువురు వక్తలు

విశాలాంధ్ర - విశాఖ : పోరాటం ద్వారానే విశాఖ ఉక్కును కాపాడుకోవాలని పలువురు వక్తలు అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద బుధవారం పాదయాత్ర అనంతరం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశాన్ని అమ్మేయాలని కుట్ర పన్నుతోందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఊపిరి స్టీల్‌ప్లాంట్ అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలని లేదంటే రాష్ట్రంలోని టీడీపీ, జనసేన పార్టీలు కేంద్రానికి మద్దతు ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. వీఆర్ఎస్ ద్వారా 2500 మంది ఉద్యోగుల్ని తొలగించాలని, మరో 500 మంది ఉద్యోగుల్ని ఇక్కడ నుంచి ఛత్తీస్‌గఢ్ ఫ్యాక్టరీకి బదిలీ చేయాలని కేంద్రం కుట్ర పన్నిందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఉపసంహ రించుకుని, సొంత గనులు కేటాయించి, ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, రూ.10వేల కోట్లు వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ వీవీ రమణమూర్తి, ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, ఎన్ఎఫ్ ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి అత్తిలి విమల, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఎస్.వెంకట లక్ష్మి, భారత నాస్తిక సమాజం జిల్లా, రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామమూర్తి, వై.నూకరాజు, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కేఎస్ చలం, మహిళా చేతన కె.పద్మ, మురికివాడల సంక్షేమ సంఘం తరపున కె.రవికుమార్, ఈసారపు లక్ష్మి, హెచ్‌ఆర్ఎఫ్ నుంచి శరత్, కె.అనురాధ, ప్రగతిశీల కార్మిక సంఘం తరపున కె.అన్నపూర్ణ, ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం, శ్రీకాకుళం హెచ్‌ఆర్ఎఫ్ తరపున కేవీ జగన్నాథరావు, అరుణోదయ సంఘం తరపున నిర్మల, పోతనపల్లి అరుణ, విజయనగరం పీవోడబ్ల్యూ నుంచి కుసుమ, దళితసేన అధ్య క్షుడు పాల్తేటి పెంటారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి కార్యదర్శి ఎం.జగ్గు నాయిడు, టీఎన్‌టీయూసీ నుంచి భూలోక రెడ్డి, సహృదయ సాహితీ సంస్థ ప్రధాన కార్యదర్శి చిన సూర్యనారాయణ, అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, విశాఖ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు తిలక్, నాగార్జున యూనివర్సిటీ మాజీ వీసీ బాలమోహన్ దాస్, చైతన్య మహిళా సమాఖ్య నుంచి డి.లలిత, దళిత విముక్తి కార్యదర్శి సుర్ల వెంకట రమణ, చౌదరి లక్ష్మయ్య, ఎస్.సుధాకర్, చిన్నారావు, ఏఎస్ఆర్ రామారావు, ఐఎఫ్‌టీయూ మల్లయ్య, బి.కల్యాణ్‌రావు, వి.కిషోర్, ఎస్.రాజు, అచ్చిబాబు, డాక్టర్ రమేష్, న్యాయవాది ప్రకాష్, మళ్ల తులసీరాం, త్రినాథరావు, విండీస్ నాగేశ్వరరావు, కిమ్స్ అరుణ్, అనిల్, ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంత్ కుమార్, ఆనంద్, వివిధ ప్రజా, పౌర, విద్యార్థి, మహిళా సంఘాల నేతలు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మ గాంధీకి ఘన నివాళులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సత్యం అహింస మార్గాలతోనే దేశ స్వాతంత్ర్యాన్ని సాధించవచ్చునని నమ్మి భారత దేశ స్వతంత్ర్యాన్ని సాధించి తెచ్చి పెట్టిన మహోన్నత వ్యక్తి జాతిపిత బాపూజి మహాత్మాగాంధీ అని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జివిఎంసి సమీపంలో సెంట్రల్ పార్కు వద్ద ఉన్న వారి విగ్రహాలకు జివిఎంసి కార్పొరేటర్లు బిపిన్ జైన్, భీశెట్టి వసంత లక్ష్మి అధికారులతో కలిసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ గాంధీ నమ్మిన సిద్ధాంతాలు సహాయ నిరాకరణ, సత్యాగ్రహం, మురికివాడల పరిశుభ్రం తదితర

వంటివి చేసేవారని తెలిపారు. అలాగే లాల్ బహదూర్ శాస్త్రి గొప్ప స్వాతంత్ర సమరయోధుడిని మహాత్మా గాంధీకి నమ్మకస్తుడని, జై జవాన్ జై కిసాన్ యుద్ధ సమయంలో బాగా పనిచేశారని, భారత దేశ రెండవ ప్రధానిగా పనిచేశారని ఆయన తెలిపారు. ఇటువంటి మహాపురుషులని పుడమి ఉన్నంతవరకు ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని తెలిపారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ నేపథ్యంలో "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛ భారత్ దివాస్" కార్యక్రమాన్ని కాపులప్పాడ డంపింగ్ యార్డ్ వద్ద బుధవారం ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహిస్తున్నామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్లు ఎస్.ఎస్.వర్మ, ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పి.డి. యుసిడి ఎం.వి.డి. ఫణిరామ్, కార్యదర్శి బి.వెంకట రమణ, పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణా రావు, జోనల్ కమీషనర్లు పి.సింహాచలం, కె.శివ ప్రసాద్, మల్లయ్య నాయుడు, బి.రాము, కార్య నిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్‌లో: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం మహాత్మాగాంధీ 155వ

జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీతమ్మధారలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ కాంస్య విగ్రహానికి కార్పొరేట్ కార్యాలయ ఉద్యోగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు డి.సుమన్ కళ్యాణి, బి.రామచంద్రప్రసాద్, ఎస్.మనిల మణి, ఎస్.హరిబాబు, టి.వి.ఎస్.ఎన్.మూర్తి, బి.అశోక్ కుమార్, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక వాడల్లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం 40వ వార్డ్ ఏకేసీ కాలనీలో కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. 61వ వార్డు మల్కాపురం నగరాల వీధి వద్ద ఐఎన్‌టీయూసీ నాయకులు రాఘవేంద్ర నాగభూషణం ఆధ్వర్యంలో జాతిపత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరావు

చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: మండలంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆనందపురం మండల జనసేన నాయకులు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గాంధీజీ దేశానికి చేసిన సేవ, స్వాతంత్రోద్యమంలో ముఖ్య భూమిక పోషించిన పోరాటాలు, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రూరల్ కార్యదర్శి మజ్జి శ్రీను, మండల పార్టీ

ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, ఉపాధ్యక్షులు బాలు, బూత్ కన్వీనర్లు గోవింద్, ప్రశాంత్, మండల నాయకులు, నాని, ఆల్తి రాజు, సురేష్, నర్సింగరావు, కృష్ణ, శ్రీను, సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

భీమిలి: మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా రాష్ట్ర మాల మహానాడు వ్యవస్థాపకులు భాగం గోపాలరావు, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగం లక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం భీమిలి బీచ్ మహాత్మా గాంధీ పార్క్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాగం గోపాలరావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు శాంతియుత భావాలను అందించిన గొప్ప కీర్తి సంపన్నుడు మహాత్మా గాంధీ అని అన్నారు.

పెదగంట్యాడ: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు సుందరయ్య కాలనీలో జరిగాయి. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఏస్వీకే.పరశురాం పాల్గొని మాట్లాడుతూ మహాత్మా గాంధీ పరమత సహనం, సత్యాన్ని, ఐక్యమత్యం తదితర అంశాలపై ప్రజలను ప్రభావితం చేశారని తెలియజేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక, గాజువాక ప్రధాన కార్యదర్శి యం.సింహచలం, జనవిజ్ఞాన వేదిక సమతా కన్వీనర్ కె.కిరణ్మయి, లలిత, పద్మ, జానకి తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి స్వామివారి కార్యనిర్వాహక కార్యాలయంలోను, 89, 92,93, 98వ వార్డుల్లో పూజ్య బాపూజీ 155వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత పూజ్య బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

తగరపువలస: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాన్ని తగరపువలస జి ఆర్ భవన్‌లో సిపిఐ నాయకులు బుధవారం నిర్వహించారు. ఈ సభకు చిల్ల నరసింహులు అధ్యక్షత

వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు అల్లు బాబురావు మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటంలో అహింసా మార్గంలో అన్ని వర్గాల ప్రజలనూ కలుపుకొని మహాత్మా గాంధీ చేసిన పోరాటం ప్రశంసనీయమని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి దేశానికి స్వాతంత్రం కోసం ఎంతోమంది పోరాటం చేశారని అన్నారు. ఏఐటీయుసి ప్రధాన కార్యదర్శి కొండవి ఈశ్వర రావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ పోరాటం నెల్సన్ మండేలా వంటి వారిని కూడా ప్రభావితం చేసిందని, ఇది మన దేశానికి గర్వకారణమని అన్నారు. సిపిఐ భీమిలి పట్టణ కార్యదర్శి కానూరి రాంబాబు, మోరా అప్పలరాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చిల్ల రాంపైడి, మనుకొండ సత్యారావు మావూరి తౌడు, అల్లం గోవింద, చెనమల్ల అప్పారావు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ: వంద సంవత్సరాల క్రిందటి కంటే నేటి ప్రస్తుత యుద్ధ వాతావరణంలోనే గాంధీ అహింసా మార్గానికి అధిక ప్రాధాన్యత ఉందని, గాంధీ మార్గమే ప్రపంచానికి శాంతియుత పరిష్కారాలు చూపగలదని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన మహాత్మా గాంధీ 155వ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సత్యం, ధర్మం, అహింసలపై ఆధారపడిందని, ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపగలిగిన శక్తి గాంధీ మార్గానికి ఉందని పేర్కొన్నారు. గాంధీ చూపిన సత్యం, ధర్మం, అహింసను మనస్ఫూర్తిగా ఆచరిస్తే సమాజంలో విలువలు పెరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ, గీతం సలహాదారు ప్రొఫెసర్ జి.సూర్యనారాయణ, గీతం సిఇఓ మీనా, జిమ్సర్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.గీతాంజలి, వివిధ కళాశాల డీన్‌లు, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ గ్రావెల్ తరలింపు: పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామపంచాయతీలో గెల్లమెట్టకు ఆనుకొని ఉన్న కొండవాలు ప్రాంతం దగ్గర అక్రమంగా కొంతమంది అక్రమార్కులు రాత్రిపూట గ్రావెల్ తవ్వకాలు చేస్తున్నారు. తెల్లారేసరికి వాహనాలన్నీ తీసుకెళ్లి తోటల్లోనూ వేరే చోట పెట్టి మరల రాత్రి అవగానే గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నారు. రెవెన్యూ అధికారులకు తెలిసినా సరే ఏమీ తెలియనట్లుగా మాకు ఏమీ సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న కొండవాలు ప్రాంతం అయినప్పటికీ నిరంతరం రెవెన్యూ వారు అదే రహదారి గుండా వెళ్లి రావడం జరుగుతున్నా కనీసం వారికి ఏం పట్టనట్టు ప్రవర్తిస్తున్నారు. అంటే వారికి ముడుపులు అందుతున్నాయని అందుకే వారు కనీసం కన్నెత్తి చూడడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. విషయం తెలిసిన పత్రికా ప్రతినిధులు వెళ్ళగా ప్రొక్లైన్ ఆపరేటర్ మాకు సంబంధం లేదు ,మీకు నచ్చిన పని చేసుకోండి అని అనగా అదే సమయంలో లోడింగ్‌కి వస్తున్న లారీ డ్రైవరు పత్రికా ప్రతినిధులను చూసి హుటాహుటిన మళ్లించి లారీతో సహా పారిపోయాడు. ప్రజల ఆస్తులకు పరిరక్షణగా ఉండాల్సిన రెవిన్యూ వారే చోద్యం చూస్తుంటే, కంచె చేను మేస్తున్న తరహాలో ఉందని స్థానికులు వాపోతున్నారు.

విశాఖ నగరానికి రాష్ట్రస్థాయి స్వచ్ఛ భాగీదారి అవార్డు

- జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ సంపత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్రస్థాయిలో విశాఖ నగరానికి స్వచ్ఛ భాగిదారిగా ప్రథమ స్థానం అవార్డు దక్కడం, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డును స్వీకరించడం ఆనందదాయకమని, ఈ స్వచ్ఛ భాగిదారీ అవార్డు విశాఖ నగర ప్రజలకు అంకితం చేయడమైనదని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ విజయవాడ నుండి పేర్కొన్నారు. బుధవారం ఆయన మచిలీపట్నంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా రాష్ట్రస్థాయిలో విశాఖ నగరానికి ప్రథమ స్థానంగా స్వచ్ఛ భాగిధారీ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగర మేయర్ ప్రజా ప్రతినిధులు, నగర ప్రజలు, పారిశుధ్య కార్మికుల సేవల సహకా రంతోనే ఈ స్వచ్ఛ భాగీధారి అవార్డు లభించిందని అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు విశాఖ నగరంలో జరిగిన స్వచ్ఛత స్వభావం - స్వచ్ఛత సంస్కారం అనే నినాదంతో చేపట్టిన కార్యక్రమంలో పరిశుభ్రత పాటించడంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛత కి భాగిదారీ, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయిమిత్ర సురక్షా శిబిరాలు అనే కార్యక్రమాలను విరివిగా చేపట్టినట్టు తెలిపారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగిందని, రాష్ట్రస్థాయిలో విశాఖ నగరం స్వచ్ఛభాగీదారి అవార్డు సాధనకు సహకరించిన ప్రజలకు అభినందనలు తెలిపారు.

స్వరూపానందేంద్ర సరస్వతి పేరు ఇకపై ఎస్.ఎన్.పాల్

విశాలాంధ్ర - పెందుర్తి: విశాఖ శారదాపీఠాదిపతి స్వరూపానందేంద్ర సరస్వతి పేరు ఇకపై ఎస్.ఎన్.పాల్‌గా మారుస్తున్నట్లు తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపారు. శారదాపీఠం పేరుతో అనేక దోపిడీలకు పాల్పడిన స్వరూపానంద స్వామిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు ఆయన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మీడియాతో మాట్లాడుతూ శారదా పీఠం పేరుతో వందల కోట్ల ఆస్తులను జగన్ ప్రభుత్వం నుండి తీసుకున్న స్వరూపానంద స్వామి తిరుమల లడ్డు వివాదంపై కనీసం స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. తిరుపతి లడ్డు అపవిత్రం, రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహ శిరస్సు శిరచ్ఛేదం అంశంలో స్వరూపానందేంద్ర మౌనం వహించిన నేపథ్యంలో అతను హిందువు అవునో కాదో తేల్చి చెప్పాలని డిమాండ్ చేసారు. పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డితో కలిసి క్రిస్టియన్ మత ప్రచారం చేసుకుంటే ఎవరికీ అభ్యంతరం లేదన్నారు. కానీ.. హిందూ దేవుళ్ళ, దేవతలు పండుగల పేరుతో ప్రజలను మోసం చేస్తే సహించేది లేదన్నారు.

వైసిపి కండువా కప్పుకుని జగన్ భజన చేసిన ఎస్.ఎన్.పాల్ కు తిరుపతి నుంచి నిధులు వచ్చేవని, ఆ నిధులతోనే నవరాత్రులు నిర్వహించే వారని తెలిపారు. హిందూ మత ఉద్ధరణ కోసమంటూ జగన్ ప్రభుత్వం భీమిలి, తిరుమలలో ఇచ్చిన భూములను స్వాధీనం చేసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ బీమా

విశాలాంధ్ర - ఆనందపురం: తర్లువాడ గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులు, పంచాయతీ కార్మికులకు సుమారు పదిమందికి 520 రూపాయలు చొప్పున 10 లక్షల ఇన్సూరెన్స్ సర్పంచ్ బిఆర్‌బి నాయుడు సొంత నిధులతో చెల్లించారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ మజ్జి శరదా ప్రియాంక, మజ్జి వెంకట్రావు, మజ్జి శ్రీను, తాట్రాజు అప్పారావు, మజ్జి రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు. వెల్లంకిలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఉప సర్పంచ్ కంచరావు శ్రీను, గ్రామ కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, నాయకులు ప్రసాదరావు పట్నాయక వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

ఆనందపురం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, సెక్రటరీ ఆనందరావు, వైస్ ప్రెసిడెంట్ శాంతిరాజు, జాయింట్ సెక్రెటరీ డేవిడ్ రాజ్, పీటర్, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్య అసోసియేషన్ అధ్యక్షులు జంగం జోషి పాల్గొన్నారు.

నామ్‌టెక్ విద్యార్థులకు 'వరల్డ్ స్కిల్స్' పోటీలలో కాంస్య పతకం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రతిష్టాత్మక 'వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్ 2024'లో ఇండస్ట్రీ 4.0 విభాగంలో నామ్‌టెక్ (న్యూ ఏజ్ మేకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) విద్యార్థులు కాంస్య పతకాన్ని గెలుచు కున్నారు. ఫస్ట్ బ్యాచ్‌కు చెందిన మెకానికల్ ఇంజనీర్లు సత్యజిత్ బాలకృష్ణన్, ధ్రుమిల్‌కుమార్ ధీరేంద్రకుమార్ గాంధీ ఈ ఘనత సాధించారని నామ్ టెక్ డైరెక్టర్ జనరల్ అరుణ్ కుమార్ పిళ్ళయ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పోటీలు ఫ్రాన్స్‌లోని లియన్లో సెప్టెంబర్ 10 నుంచి 15వ తేదీ వరకు జరిగాయన్నారు. వరల్డ్ స్కిల్స్ పోటీలను 'ఒలింపిక్స్ ఆఫ్ స్కిల్స్' అని పిలుస్తారని చెప్పారు. ఈ పోటీలు రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తున్నారన్నారు.

యువకులు తమ ఆశయాలు సాధించేలా ప్రేరేపించడం, అభిరుచిని వృత్తిగా మార్చు కోవడంలో సహాయం చేస్తుందన్నారు. ఈ ఏడాది జరిగిన పోటీలలో 89 దేశాలకు చెందిన యువ నిపుణులు ఐదు రోజుల పాటు వివిధ విభాగాల్లో పోటీ పడ్డారని పేర్కొన్నారు.

పండగ సందర్భంగా అమెజాన్ డాట్ ఇన్‌లో నవరాత్రి స్టోర్

విశాలాంధ్ర- విశాఖపట్నం: పండుగ సీజన్ సందర్భంగా అమెజాన్ డాట్ ఇన్‌లో నవరాత్రి స్టోర్‌లో దుస్తులు, ఎలక్ట్రానిక్ ఐటమ్స్, గాడ్జెట్లు బహుమతుల సెలక్షన్లతో పండుగకు సిద్ధంగా ఉన్న వివిధ ఉత్పత్తులు కస్టమర్లకు మునుపెన్నడూ లేని విధంగా మంచి రాయితీతో అందిస్తు న్నట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. సాంప్రదాయ దుస్తులు, అప్లయెన్సులు, గృహాలంకరణ, ఫ్యాషన్, సౌందర్య ఉత్పత్తులు, ఇంకా మరెన్నో రకాల నిత్యావసరాల విస్తృత సెలక్షన్ల నుండి ఎంచుకునేటప్పుడు అమెజాన్ యొక్క సాటిలేని సౌలభ్యాన్ని మెంబర్లు పొందవచ్చునన్నారు. 12 అక్టోబర్ 2024 వరకు స్టోర్ లైవ్‌గా ఉంటుందని, కాషియో, బాడీషాప్, రియల్మి, బోట్, సామ్సంగ్, అమెజాన్ ఈకోడాట్, ఎల్జి, టాటా, కాడ్బరీ, టైటన్, ఇంకా మరెన్నో రకాల కస్టమర్లు మెచ్చిన బ్రాండ్ల పై పండుగ షాపింగ్ అనుభవాన్ని సరళతరం చేసే విధంగా స్టోర్ ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. అత్యుత్తమమైన షాపింగ్, సేవింగ్స్, వినోదాన్ని ఒక్క అమెజాన్ ప్రైమ్ మెంబర్షిప్‌తో పొందవచ్చు అని చెప్పారు.

54 మాంసం దుకాణాలు సీజ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జీవీఎంసీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన 54 మాంసం దుకాణాలను సీజ్ చేసినట్లు జీవీఎంసీ వెటర్నరీ అధికారి డాక్టర్ కిషోర్ తెలిపారు. బుధవారం జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ పరిధిలో మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన చికెన్, మటన్, చేపలు దుకాణాలపై జీవీఎంసీ వెటర్నరీ అధికారులు దాడులు నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నగరంలో చేపలు, చికెన్, మటన్ దుకాణాలకు సెలవు ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన 54 దుకాణాలను సీజ్ చేయడమైనదని, అలాగే పలు దుకాణదారుల నుండి రూ.68000/- అపరాధ రుసుము వసూలు చేశామని, 180 కేజీల చికెన్,110 కేజీల మటన్,30 కేజీల చేపలు, 23 కేజీలు రొయ్యలను దుకాణాల నుండి సీజ్ చేసి డంపింగ్ యార్డ్‌లో పూడ్చడమైనదని ఆయన తెలిపారు.

బిజెపి పరిపాలన నుండి రాజ్యాంగాన్ని కాపాడాలి

పీసీసీ జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్

విశాలాంధ్ర - పాయకరావుపేట: బిజెపి పరిపాలన నుండి దేశ ప్రజలకు విముక్తి కలిగించాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని పీసీసీ జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ అన్నారు. జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో జగతా శ్రీనివాస్ పాల్గొన్నారు. జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి పరిపాలనలో దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దేశంలో రాజ్యాంగ వ్యతిరేక పరిపాలన సాగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడంతోనే దేశ ప్రజల సమస్యలు తీరుతాయని తెలిపారు.

అప్పన్నకు జన సైనికులు మొక్కు చెల్లింపు

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్‌లో ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ దీక్ష విరమించిన సందర్భంగా సింహాద్రి అప్పన్న తొలి పవంచా వద్ద స్థానిక జన సైనికులు కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. వార్డ్ అధ్యక్షులు మజ్జి సూరిబాబు మాట్లాడుతూ తిరుమల లడ్డూ కల్తీ నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గత నెల 22న ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టిన విషయం తెలిసిందే. 11 రోజుల పాటు దీక్షను కొనసాగించారని తెలిపారు. కార్యక్రమంలో జనసేన, తెదేపా, భాజాపా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఆపరేషన్ అభయ షార్ట్ ఫిలిం విడుదల

విశాలాంధ్ర - విశాఖపట్నం: నగరానికి చెందిన పలువురు యువత ఆధ్వర్యంలో నిర్మించిన ఆపరేషన్ అభయ అనే షార్ట్ ఫిలింను జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ బుధవారం లాంచ్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా మద్రిపాలెం లోని వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రీన్ బెల్ట్ పార్క్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ షార్ట్ ఫిలింను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ అభయ టీం సభ్యులు శ్రావణ్ కుమార్, వరుణ్ టాస్కిన్, శ్రీనివాస్, ఫణి, వాసు సునీల్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా జాతిపితకు ఘన నివాళులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు విశాఖలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతిపితకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టీడీపీ కార్యాలయంలో....

మహాత్మా గాంధీ , లాల్ బహదూర్ శాస్త్రి అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారి చిత్రపటాలకు గండి బాబ్జి, శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతూ అహింసా మార్గంలో ఈ దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి చేసిన కృషిని దేశ ప్రజలు మర్చిపోలేరని ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు అధ్యక్షులు గండి బాబ్జి, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ సీతం రాజు సుధాకర్, ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోలమర శెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ, తోటరత్నం, కార్పొరేటర్లు గొలగని వీరారావు, ఊరుకుటి నారాయణ,విల్లూరు భాస్కరరావు, దక్షిణ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కెదారి లక్ష్మి జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి గనగళ్ళ సత్య, జిల్లా నాయకులు బొడ్డేటి మోహన్, విల్లూరి చక్రవర్తి, ఎర్నాగుల జగదీష్, పులి రమణారెడ్డి, మందవరపు వాసుదేవరావు, నరవ పైడ్రాజు, ఈతలపాక సుజాత, బుచ్చరామిరెడ్డి, బంటుమిల్లి సూర్యనారాయణ, పొడుగు కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పార్లమెంట్ మాజీ సభ్యులు ఎంవివిఎస్ మూర్తి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

జనసేన కార్యాలయంలో: జనసేన పార్టీ నగర కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు, దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ భారత దేశ స్వాతంత్రం కోసం అహింస, సత్యం ఆయుధాలుగా చేసుకుని విజయం సాధించారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల ఇన్చార్జులు శ్రీమతి ఉషాకిరణ్, ప్రశాంతి, శివ ప్రసాద్ రెడ్డి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ వసంత లక్ష్మి, కార్పొరేటర్ నాగరాజు, మాజీ కార్పొరేటర్లు రాజు, ఉమ, పిల్లి రమణ, ఉత్తరాంధ్ర జిల్లాల మహిళా సమన్వయ కర్తలు, వివిధ వార్డుల అధ్యక్షులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో: ఎండాడ, లా కాలేజ్ రోడ్డులో ఉన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ పట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శాసన మండలి సభ్యులు కుంభ రవిబాబు, రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, రాష్ట్ర మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వర్‌రావు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల రవి రెడ్డి, నియోజకవర్గం పరిశీలకు తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు పెర్ల విజయ్ చంద్ర, పోతిన శ్రీనివాసరావు, రాష్ట్ర అనుబంధ విభాగాల ఉపాధ్యక్షులు ద్రోణంరాజు శ్రీ వాస్తవ, మంతెన మాధవి వర్మ, పార్టీ నాయుకులు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్, చెన్న దాస్, కార్పోరేట్ బి.పి.ఎస్ కుమార్ జైన్, జోన్ల అనుబంధ విభాగల ఇన్ చార్జు అల్లంపలి రాజు బాబు, వంకాయల మారుతీ ప్రసాద్, బి.పద్మావతి, అనుబంధ విభాగల అధ్యక్షులు బోని శివ రామ కృష్ణ, వానపల్లి ఈశ్వర్‌రావు, సకలభక్తుల ప్రసాద్‌రావు, రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగం సభ్యులు జగుపల్లి నరేష్, మలేశ్వారి, సూరిబాబు, మధు సంపాతి, అంబటి శైలేష్, మధు రెడ్డి తదితరాలు పాల్గొన్నారు.

కొమ్మాది: మధురవాడ చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి చంద్రంపాలెం పెద్దలు, గ్రామస్తులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా చంద్రశేఖర్, పిళ్లా శ్రీనివాసరావు నాయకులు పిళ్లా సూరిబాబు, పిళ్లా అప్పన్న, జగుపిల్లి అప్పారావు, పి.వి.రమణమూర్తి, బొల్లు అప్పారావు, యస్.ఆర్.బాబు, పీస జయ కుమార్, పీస నాని,బూరాడ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ: మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా జోన్ 3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ కి ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ కృషి, అహింస మార్గంలో చేసిన పోరాటం మనకు స్ఫూర్తి కావాలన్నారు. వినియోగదారులకు పూర్తి స్థాయి సేవలు అందించడం జాతి పితకు నివాళి అన్నారు. అదే సమయంలో విద్యుత్ సంస్థ ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 2వ తేదీన తీసుకున్న విద్యుత్ సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగుల భద్రత నిమిత్తం సేఫ్టీ ఫైట్ డివిజన్ ఆఫీస్ ఆవరణలో నిర్వహించారు. అదే సమయంలో ఎనర్జీ అసిస్టెంట్ గ్రేడ్ 2 ఉద్యోగులు నేటికి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డివిజన్ ఆఫీస్ ఆవరణలో వేడుకలు జరుపుకున్నారు.

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు వై.యస్.ఆర్.సీ.పీ కార్యాలయంలో మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వార్డు ఇన్‌చార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటి శ్రీనివాసరావు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల ఈశ్వరరావు, కాండ్రేగుల రమణ, ప్రగడ గోవింద రాజులు, కోమటి రమాదేవి, సారిపల్లి దేవుడు, సుందర మూర్తి, జే.యన్.మూర్తి, జల్లు బాబ్జి, కోనేటి పారిపల్లి, వండ్రాసి సన్యాసిరావు, అప్పికొండ నానాజీ, కొమరపు చిన్నబాబు, పిడుము రమణ, కన్నంరెడ్డి శ్రీనివాస్, దిమ్మల శివప్రసాద్, గంధవరపు నారాయణ పాల్గొన్నారు.

డీఈవో కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

విశాఖ సిటీ: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి విశాఖపట్నం కార్యాలయంలో గాంధీ జన్మదిన సందర్భంగా తన సిబ్బందితో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ, ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఇమంది పైడిరాజు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలను నిజం చేసేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యను బోధించి నేటి బాలలను రేపటి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం జిల్లా కార్యాలయ ఆవరణలో స్వచ్ఛతహి సేవలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.

గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ స్థానిక ఎన్.ఎస్.టీ.ఎల్ మహాత్మా గాంధి 155వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. డైరెక్టర్ డా. అబ్రహం వెరూఘీస్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పిదప ఆయన మాట్లాడుతూ సమగ్రత, త్యాగం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉందని ఆయన పేర్కొన్నారు. మానసి ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.టి.ఎల్, వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 50 మంది నిరుపేద పాఠశాల విద్యార్థులకు స్టడీ కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో డా. హెచ్.ఎన్ దాస్, చైర్మన్ కార్యవర్గం, వేడుకల కమిటీ చైర్మన్ రవి ఆనంద్, సెక్రటరీ వర్క్స్ కమిటీ అలోక్ కుమార్ చంద్, ఎన్.ఎస్.టి.ఎల్ సి.ఈ యూనియన్ వైస్ ప్రెసిడెంట్, జే.ఎన్ వర్మ సెక్రటరీ సి.ఈ యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: ప్రపంచ మానవాళి మరిచిపోలేని వ్యక్తి మహాత్మాగాంధీ అని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పెందుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గల మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ఎంపిపి నాగమణి, ఎన్డీఏ నాయకులతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంచకర్ల మీడియాతో మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి గాంధీ ఎంతో కృషి చేశారన్నారు. నేటి యువత గాంధీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. అహింస మార్గం ద్వారా భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన వ్యక్తి మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. అంతకు ముందు హిందు ధర్మ పరిరక్షణ కోరుతూ ఉముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షకు సంఘీభావంగా సుజాత నగర్ లో స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు అద్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. బీజెపి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రామునాయుడు, టిడిపి నాయుకులు సేనాపతి శంకర్రావు, జనసేన నాయకులు పార్వతి, సోమశేఖర్, గొర్లె అప్పారావు, రాపర్తి కిషోర్, ఆర్.ఎస్, నాయుడు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: ట్వింకిల్ విద్యానికేతన్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.శాంతి పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసే నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ శాంతి అహింస మార్గంలోనే దేశానికి స్వాతంత్ర్యం సాధ్యమని నమ్మి కుల మత వివక్షలేని సమ సమాజ స్థాపనకు కృషి చేసిన జాతిపిత మహాత్మా గాంధీ అని, అహింస అనే ఆయుధంతో ఇంగ్లీషు దొరలను తరిమి కొట్టిన సమరయోధుడు యావత్ ప్రపంచానికే స్ఫూర్తిప్రదాత జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. ఆయన కన్న కలలను సుభిక్షమైన భారతదేశం అత్యున్నత స్థానంలో ఉండాలని ఆయన కన్న కలల స్ఫూర్తితో ముందుకు సాగుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

తగరపువలస: అవంతి కాలేజీలో గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లో గాంధీ జయంతిని మహాత్మాగాంధీ సూత్రాల పట్ల ఎంతో ఉత్సాహంతో, అంకితభావంతో జరుపుకుంది. విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది కలిసి క్యాంపస్‌ను శుభ్రం చేయడానికి, పరిశుభ్రత, పరిశుభ్రత సందేశాన్ని వ్యాప్తి చేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి విద్యార్థులు, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివా సరావు, డా.బి.మురళీకృష్ణ, చంద్ర శేఖర్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు యాజమాన్యంతో కాంట్రాక్ట్ కార్మికుల చర్చలు



విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం సుమారు 4200 మంది కాంట్రాక్ట్ కార్మికుల గేట్ పాస్‌లను 27.09.2024న రద్దు చేసిందని యూనియన్ల ప్రతినిధులు రివిజీనల్ లేబర్ కమిషన్ (విశాఖ) జె.కె మహంతి, సమక్షంలో ఉక్కు జనరల్ మేనేజర్ (ప్లాంట్ హెచ్.అర్) బాను కార్మిక సంఘా ప్రతినిధులతో జరిగాయి. ఈ చర్చలలో కాంట్రాక్టు కార్మికులందరూ 29.09.2024న కొత్త గేట్ పాస్ విధానంతో తిరిగి విధుల్లో చేరారు. ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం ఒక నెల తాత్కాలిక గేట్ పాస్‌లు, ప్రస్తుత అలవెన్సులను జారీ చేయకుండా పాత గేట్ల పాస్ విధానాన్ని పునరుద్ధ రించాలని యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. పాత గేట్ పాస్ విధానాన్ని పునరుద్ధరించని పక్షంలో పారిశ్రామిక చర్యలకు దిగవచ్చని యూనియన్ ప్రతినిధులు విశాఖ ఉక్కు యాజమా న్యాన్ని హెచ్చరించారు. చివరకు సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు వీలుగా ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని అదికార్లు రాజీ అధికారిని చేశారు. యాజమాన్యం దాదాపు 3700 కాంట్రాక్ట్ లేబర్ పాస్‌లను రద్దు చేసి, వాటిని ఆన్‌లైన్ పాస్ విధానంలో వీలైనంత త్వరగా పునరుద్ధరిం చనున్నట్లు తెలిపారు. అన్ని పార్టీలు తమ ఏర్పాటులో అన్ని సౌకర్యాలతో పాటు గేట్ పాస్ విధానాన్ని ప్రస్తుత పద్ధతిని కొనసాగించాలని అంగీకరించారు. నేటి నుంచి ఏడు రోజుల్లో(వారం) ఆన్‌లైన్ పాస్ విధానాన్ని పునరుద్ధరించాలని యాజమాన్యాన్ని లేబర్ అదికార్లు ఆదేశించారు. కార్మిక చట్టాలను కూడా ఖచ్చితంగా పాటించాలని సజావుగా పారిశ్రామిక సంబంధాలు కొసాగించిన ప్లాంట్ ఉత్పత్తి కోసం స్థాపనలో శాంతి సామరస్యాన్ని కొనసాగించాలని చెప్పారు. ప్లాంట్ ఉత్పత్తి, ఉత్పాదకతకు ఆటంకం కలిగించే ఎటువంటి పారిశ్రామిక చర్యలను ఆశ్రయించవద్దని అన్ని యూనియన్‌లకు సూచించారు. ఈ చర్చలలో మత్రి రవి, స్టీల్ ప్లాంట్ అఖిల పక్ష కార్మికులు సంఘాల నాయకులు జి.శ్రీనువాస్‌రావు, బి.రాకేష్, పి.వి నాగేష్, వి.అప్పారావు, రామరెడ్డి, కె.పి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.